BHARATH SAMACHAR DIGITAL

30, సెప్టెంబర్ 2025, మంగళవారం భారత్ సమాచార్

మహబూబ్‌నగర్‌లో సీనియర్ సిటిజన్స్ బతుకమ్మ సంబరాలు



భారత్ సమాచార్.నెట్, మహబూబ్‌నగర్ జిల్లా : తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు జిల్లా కేంద్రంలో భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలుర కళాశాల మైదానంలో సుప్రభాత్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో సీనియర్ సిటిజన్స్ పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వృద్ధ మహిళలు రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మల చుట్టూ చేరి, సాంప్రదాయ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని సృష్టించారు.

తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే ఈ వేడుకల్లో సీనియర్ సిటిజన్స్ పాల్గొనడం పట్ల క్లబ్ కన్వీనర్ పాడురంగం సంతోషం వ్యక్తం చేశారు. సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకంగా నిలుస్తాయని అయన అన్నారు. ఈ వేడుకల్లో క్లబ్ సభ్యులు శంకరయ్య, భీమిరెడ్డి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని కథనాలు :

> మాజీ జడ్పీ చైర్మన్ బర్త్ డే.. రక్తదాన శిబిరం ఏర్పాటు

© 2025 Bharath Samachar